# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 23 మార్చి, 2025 | 4 పేజీలు


## రామాయపట్నం పోర్ట్‌కు భూమి ఇచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తాం

**విశాలాంధ్ర-గుడ్లూరు:** ఆన్లైన్ సమస్యలను నివృత్తి చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాం అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గుడ్లూరు మండలం చేవూరు గ్రామ సచివాలయంలో శనివారం ఉదయం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరియు కందుకూరు సబ్ కలెక్టర్ టి.తిరుమణి శ్రీ పూజ పాల్గొన్నారు. రామయపట్నం పోర్టుకు భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని, ఆన్లైన్లో సమస్యలు నివృత్తి చేసి నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చూస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగి విధంగా చూస్తామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఆన్లైన్లో ఏవైనా రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులను ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వర్ణ ఎంపీడీవో వెంకటేశ్వరరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి

- నగరంలో 6 ఏసీ బస్టాండ్లను త్వరలో ప్రారంభిస్తాం

- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన అన్ని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం నెల్లూరు నగరంలో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. 9వ డివిజన్ నవాబుపేట, నజీర్‌తోట సమీపంలోని ఎఫ్‌సిఐ కాలనీలో పలు మున్సిపల్ పార్కులు, నవాబుపేట పత్తివారి ప్రాథమిక పాఠశాల, బీవీఎస్ హైస్కూల్, తడికల బజారులోని ప్రాథమిక పాఠశాల, పార్కు ఏర్పాటుకు స్థలం, రేబాలవారిధిలో శిథిలావస్థలో వున్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి భవనాలను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-19 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, ప్లే, జిమ్ ఎక్విప్‌మెంటు ఏర్పాటుచేశామని చెప్పారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అప్గ్రేడ్ చేసి అత్యాధునిక వసతులతో చిన్నారులకు ఆనందం, ఆహ్లాదం పంచే విధంగా తయారు చేస్తున్నామని చెప్పారు. 54 డివిజన్లలో పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంటు, ప్లే ఎక్విప్‌మెంటు ఏర్పాటు పనులు ఏప్రిల్ మొదటివారంలో పూర్తి కానున్నట్లు చెప్పారు. రేబాల వారి వీధిలోని శిథిలావస్థకు చేరిన చిన్నపిల్లల ఆసుపత్రి స్థానంలో మంచి పార్క్ ను నిర్మిస్తామని చెప్పారు. ఒక కమ్యూనిటీ హాల్, ఇండోర్ ప్లే ఎక్విప్మెంట్ ఉండేలా డిజైన్ చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే జూన్12 లోగా పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో ప్లే, జిమ్

2లో

### సనాతన, రాజ్యాంగం పేరుతో

## మహిళల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు

- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** ప్రదమైన జీవితం దాతృత్వం కాదు.. ఇది మహిళల హక్కు అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపి దుర్గ భవాని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, నెల్లూరు నగర మహాసభలు శనివారం వి.వనజ అధ్యక్షతన, టౌన్ హాల్ రీడింగ్ రూమ్లో జరిగింది. మహిళా సంఘం మాజీ జిల్లా అధ్యక్షురాలు సప్రం మహేశ్వరమ్మ మహిళా సంఘం జండా ఆవిష్కరించారు. అనంతరం ఈ మహాసభకు ముఖ్య అతిథు లుగా విచ్చేసినటువంటి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మిలు మాట్లాడుతూ, బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి కొరకు భారతదేశానికి స్వాతంత్రం కావాలని, అందరికంటే ముందుగా, సంఘటితమై సంఘం ఏర్పాటు చేసుకొని స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తికి బాటలు వేసినది మన ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం, అటువంటి మహిళా సంఘం లో మీరంతా సభ్యులుగా ఉన్నందుకు కార్యకర్తలుగా ఉన్నందుకు నాయకులుగా ఉన్నందుకు నిత్యం నిరంతరం మనం గర్వపడాల్సి నటువంటి పరిస్థితి. దానితోపాటు ప్రస్తుతం ఇంటా బయట సమాజం దేశం, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు ఏ విధమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారు ఏ విధమైనటువంటి వివక్ష వారి పట్ల చూపుతుంది ప్రభుత్వాలు, రాజకీయ చైతన్యం కలిగి నిరంతరం మహిళలుగా మనం మహిళా శక్తిని ఈ సమాజానికి సాటి చూపాలి.భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, ఇక్కడ జనాభాలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నారు. దేశంలో మహిళల స్థితి ఏమిటి? ఇది సమాజాల వృద్ధికి సహాయపడుతుందా? అమర్త్య సేన్ ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత 'మనలో ప్రతి ఒక్కరూ ముఖ్యమైన మంచిని ఉపయోగించు కోవచ్చు, ఒక రొట్టె ముక్క నుండి పొందే ఒకరి నుండి మరొకరికి భిన్నంగా ఉంటాయి. సమాజంలోని ప్రతి వ్యక్తికి వారి స్వంత ఉద్యోగం ఉంటుంది మరియు నెరవేర్చాల్సిన పాత్రలు ఉంటాయి, వాటి మధ్య తేడాను గుర్తించి వాటిని అణచివేసే హక్కు మనకు లేదు. మహిళలు సమాజంలో రెండు పాత్రలు పోషిస్తారు, వారు తమ వంట ఇంటి పనులను అలాగే సేవలు చేస్తారు, అయినప్పటికీ సమాజానికి వారి సహకారం విషయానికి వస్తే వారు నిర్లక్ష్యం చేయబడతారు. మహిళలు చేసే పనులలో సగానికి పైగా పేలవమైన జీతం లేదా జీతం లేనివి. ఉద్యోగం లో రక్షన లేదు. ఒకపక్క సామ్రాజ్యవాద దేశాలని చెప్పుకుంటున్న అమెరికా రష్యా లాంటి దేశాలు అంతరిక్షంలోకి మహిళలను పంపిస్తుంటే, మన దేశంలో సనాతన పేరుతో రాజ్యాంగం మహిళలు కల్పించిన హక్కులను కాలరాస్తూ, తిరిగి మరలా వంటింటికి పరిమితం చేయాలని కుట్ర జరుగుతున్నది. అదే కాకుండా ఏదైతే స్త్రీలకు మహిళలకు చిన్న బిడ్డలకు వ్యతిరేకంగా మనస్మృతి తయారు చేయబడ్డదో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం బదులు దీనిని చాప క్రింద నీరు లాగా అమలు చేస్తున్నది, మరోవైపు మహిళలుగా మనలో చైతన్యం పూర్తిగా వైపు పయనిస్తున్నది, ఇంటా బయట సమాన హక్కుల కోసం మన గలం వినిపించే పరిస్థితి లేదు. క్రమేనా మహిళలు అక్షరాస్యతా శాతం తగ్గిపోతున్నది. గత పది సంవత్సరముల నుంచి భృన న హత్యలు మరింత పెరుగుతున్నయి. ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో మీరంతా సమాజంలో జరుగుతున్నటువంటి అవినీతి కార్యక్రమం లో మహిళల పట్ల చిన్నచూపులు మహిళల పట్ల వివక్ష మహిళల పట్ల మానభంగాలు, మహిళల పట్ల అసభ్య

2లో

## రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దు

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర-విడవలూరు:** ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన విడవలూరు లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కనీసం మద్దతు ధర కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తుందని కొనుగోలు ప్రక్రియను కూడా సులభతరం చేశారని అన్నారు దళారుల మాయలో పడకుండా కొంచెం ఓపిగ్గా వ్యవహరించి రైతులు అమ్ముకోండి అని కష్టపడి పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు ఎందుకు అమ్ముకోవాలి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల విక్రయించి పుట్టికి 19720కి పొందే ధాన్యం విక్రమ్ విషయంలో ఏ ఇబ్బంది వచ్చినా మా దృష్టికి తెస్తే దానిని పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు. తొలి కారు పంట బాగా పని ఉందని రైతుల ప్రధానంగా కేఎన్ఎం బీపీటీ రకాలు సాగు చేశారని ఆర్ఎన్ఆర్ విషయంలో కనీసం మద్దతు ధర ఇబ్బంది లేనప్పటికీ కేఎన్ఎమ్ కొంత ధర తగ్గినట్లు తెలుస్తుంది బీపీజీ సాగు చేసింది రైతులు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని దగ్గరలో ఉన్న మెలకు ట్యాగ్ చేశారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను రైతుల సంప్రదిస్తే ట్యాగ్ చేసిన రైస్ మిల్లుకు ధాన్యం తోలు ఎలా చర్యలు తీసుకుంటారు. ఎకరాకి 85 బస్తాలు చొప్పున ఖాళీ గోతాలు అందుబాటులో ఉంచామని బ్యాక్ గ్యారెంటీ ఇస్తున్నామన్నారు. గ్యారంటీలో ఇవ్వని రైసు మిల్లర్లపై కలెక్టర్ జాయింట్ కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారు ఖాతాల్లో నగదు జమవుతుందని పొలాల్లో నుంచి ధాన్యాన్ని రైస్ మిల్కు తరలించేందుకు అవసరమైన మేర లారీలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. మాజీ సొసైటీ అధ్యక్షులు మాతోరు శ్రీనివాసులు రెడ్డి డిష్టిబూటర్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహర్ రెడ్డి సంఘం అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు ఇటిడిపి నాయకులు ఎస్ సత్యం రెడ్డి సొసైటీ కార్యదర్శి దద్దోలో రవి సొసైటీ టీఏ అవిశ మోహన్ కంప్యూటర్ ఆపరేటర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, బైక్ ఢీ.. ముగ్గురు మృతి

**విశాలాంధ్ర-మనుబోలు:** మనుబోలు మండలంలోని గొట్లపాలెం వడ్లపూడి గ్రామాల మధ్య శనివారం మధ్యాహ్నం ఎదురెదురుగా మోటార్ సైకిల్ ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వడ్లపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సురేంద్ర (30) సైదాపురం మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన వరుణ్ తేజ్(18) దుర్మరణం చెందారు. వరుణతేజ్ సిబిజెడ్ మోటార్ సైకిల్ పై తన ఇద్దరు స్నేహితులను అమ్మ వాళ్ళ (తాత) ఊరికి వచ్చాడు. వడ్లపూడి కి వెళ్లి తిరిగి గొట్లపాలెం ముగ్గురు మోటార్ సైకిల్ పై వేగంగా వస్తున్నారు. పొదలకూరుకు చెందిన ఆటో డ్రైవర్ సురేంద్ర వడ్లపూడిలో ఇల్లరికం ఉంటున్నాడు. పొదలకూరు నుంచి వడ్లపూడికి ఆటోలో వస్తుండగా ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను రెండూ ఎదురెదురుగా అదుపు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ నడుపుతున్న వరుణ్ తేజ్ మరొక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మోటార్ పెక్కులపై ముగ్గురు ప్రయాణిస్తుండగా ఇద్దరు స్పాట్లో మృతిచెందగా మరొక యువకుడు తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. ఆటోలో ముగ్గురు ప్రయాణిస్తుండగా ఆటో డ్రైవర్ అక్కడి చనిపోగా ఇద్దరు తీవ్రగాలై నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. సమాచారం అందుకున్న నెల్లూరు రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు, మనుబోలు ఎస్ఐ ఎం.ఎస్.రాకేష్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దొంగలు బాబోయ్ దొంగలు

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జాతీయ రహదారి స్విమ్మింగ్ పూల్ సమీప ఇంటి గేటును పగలగొట్టి లోపలికి ప్రవేశించి తలుపులు, రెండు బీరువాలు పగలగొట్టి నగదు వెండిని దోచుకెళ్లిన దొంగలు. పోలీసులకు సమాచారం అందించిన ఇంటి యజమాని. వివరాలు సేకరిస్తున్న వరికుంటపాడు పోలీసులు.

## కసుమూరు రెసిడెన్సీ బాధితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, పాలిచర్లపాడు గ్రామం లో ఎస్ ఎస్ఆర్ ఆర్కేడ్ ప్రైవేట్ లిమిటెడ్ కసుమూరు రెసిడెన్స్ బాధితులకు న్యాయం చేయాలని మల్లి శ్రీనివాసులు, తుమ్మ మునిరత్నం కోరారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కసుమూరు రెసిడెన్సీ వారి దగ్గర నుండి 2017 సంవత్సరము నుండి దశల వారిగా 326మంది ప్లాట్లు కొనుగోలు చేసేమన్నారు. ఈ ప్లాట్ నంబూరి శ్రీనివాసులు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ ఆర్కేడ్ ప్రైవేట్ లిమిటెడ్ కసుమూరు రెసిడెన్సి అనే పేరుతో ప్లాట్లను 2017 వ సంవత్సరం నుండి దశలవారీగా ప్లాట్లను ప్రజలకు అమ్మడం జరిగింది. తదుపరి 2022 సంవత్సరంలో పెళ్లూరు పెంచలయ్య, రమణయ్య ,శ్రీహరి అనే వ్యక్తులు రియాల్టర్ దగ్గర కొనుగోలు చేసే ప్లాట్లను తమ 326 ప్లాట్లను దున్నేశారని ఆరోపించారు. మొత్తం 10 ఎకరాల 29 సెంట్లు భూమి ఉన్నట్లు బాధితులు తెలిపారు. తాము కూలి నాలి చేసి దాచుకున్న డబ్బులతో రియాల్టర్ నంబూరు శ్రీనివాసులు దగ్గర కొనుగోలు చేయడం జరిగింది. కొనుగోలు చేసిన ప్లాట్ లకు అన్ని సక్రమంగా ఉండడంవల్ల మార్ట్ గేజీ లోన్లు కూడా ఇవ్వడం జరిగింది. పొలం యజమానికి రియాల్టర్ కొంత డబ్బు చెల్లించకపోవడం వల్ల తాము నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఈ విషయం మీద గ్రామం ,మండలం ,జిల్లాలోని అందరు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వారికి ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని వాపోయారు. ఈ విషయం మీద జిల్లా అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధితులు పాల్గొన్నారు.

## జనసేన జనవాణి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరు గోమతి నగర్ లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నట్లు నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేశ్వర్లు, సుధా మాధవ్, ఆఫీస్ ఇంచార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు

## పవన్ పై కొండంత అభిమానం

విశాలాంధ్ర, నెల్లూరు సిటీ విశాఖపట్నానికి చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమాని తాతా బాబురావు సైకిల్ యాత్ర చేపట్టారు. బాబురావు చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం నెల్లూరుకు చేరుకుంది. బాబురావుకు జనసేన సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ స్వాగతం పలికారు. గోమతి నగర్ లోని జనసేన కార్యాలయంలో జనసైనికుడు, పవన్ కళ్యాణ్ అభిమాని తాత బాబురావుకు విశ్రాంతి తీసుకునేందుకు మల్లికార్జున యాదవ్ ఏర్పాట్లు చేశారు. నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ నిస్వార్థ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. బాబురావు మాట్లాడుతూ జనసేన అధికారంలోకి వచ్చే సైకిల్ యాత్ర చేస్తానని, తాము సైకిల్ యాత్ర ద్వారా తిరుమలకు చేరుకుని అక్కడ స్వామి వారిని దర్శించుకుని హైదరాబాద్ వెళ్లి పెద్దమ్మతల్లిని దర్శించుకుంటామన్నారు.

## పోక్సో చట్టం పై బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-కావలి: హైకోర్టు వారి ఆదేశాల మేరకు కావలి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అక్కడ ఉన్న బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే బాలికలకుమండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టం పై అక్కడ ఉన్న బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే బాలికలకు వున్న రక్షణ చట్టాలు- హక్కులు, గుడ్ టచ్, బాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలకు రక్షణ, హింసలు పెరిగి పోతున్నాయి అని కావున తక్షణమే చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి అని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ మరియు స్పెషల్ మేజిస్ట్రేట్ పరుసురాలు అక్కడకు హాజరైన బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ యం.మాల కొండారెడ్డి, హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

## సాగరంలో మెటుకూరు వారి ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-అనంతసాగరం: అనంతసాగరంలో రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ఆదివారం మెటుకూరు కుటుంబ సభ్యులు, సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండలకేంద్రంలో ముస్లిం సోదరులకు సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలుగుదేశం నాయకులు ఖాసిం భాష, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఉత్తర కాలవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మెట్టుకూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ మతసామరస్యానికి, సహృద్భావానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. స్థానిక మండల కూటమి నాయకులు, రాజకీయ నాయకులు, ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని తెలిపారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదాల సుబ్బానాయుడు ఇటీవల మరణించారు. శనివారం వారి ఇంటి వద్ద జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాల రవి, పార్టీ నాయకులు గొంది నరసింగరావు, పొడపాటి అశోక్, సోమినేని కొండలరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పనుల రికార్డింగ్ బాగా చేశారు

విశాలాంధ్ర-ముత్తుకూరు: జాతీయ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ సందర్భంగా డ్వామా పిడి. గంగాభవాని మాట్లాడుతూ మండలంలో 20 పంచాయితీల లో జాతీయ ఉపాధి హామీ పనులు దాదాపుగా బాగానే జరిగాయి అన్న రు. ఎనర్జీ ఎస్ కింద చిన్న చిన్న పొరపాట్లు జరిగిందన్న 29,251, సర్వ శిక్ష అభియాన్ రికార్డులు లేనందున ఒక లక్ష 94 వేల రూపాయల ను రికవరీకి ఆదేశించినట్టు ఆమె తెలిపారు. జాబు కార్డ్ లలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని వారంలోగా సరి చేయాల్సి ఉంటుందని సరి చేసిన రికార్డులను ఎంపీడీవోకు చూపించాలని చెప్పడం జరిగిందన్నారు. అలాగే చెక్ మెజర్మెంట్, రికార్డులు సక్రమంగా ఉంచుకోవడం వంటి పనులను బాగా చేశారన్నారు. 2023. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులకు ఈ ప్రజా వేదికలో చర్చించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే ఈ ఏడాది సంబంధించి మరో ఐదు రోజులు మాత్రమే పని దినాలు ఉన్నాయని ఇప్పటికే మండలంలో 82 శాతం ఉపాధి పనులు చేయడం జరిగిందని, కనీసం దానిని 90 శాతానికన్నా తీసుకుని వచ్చేందుకు ఈ ఐదు రోజుల్లో కృషి చేయాలని ఆమె ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లకు, ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ విజయలక్ష్మి, క్వాలిటీ కంట్రోల్ అధికారి సతీష్ బాబు, ఏపీడి. గాయత్రి, అంబుడ్స్ మాన్ వెంకటరెడ్డి, జాతీయ ఉపాధి హామీ మండల కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ లో ఘనంగా టెక్నోపల్స్ 2కె25



విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "టెక్నోపల్స్ 2కె25" పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక విద్యపై ఒకరోజు సింపోసియం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సింపోసిమ్‌కి జాతీయ స్థాయిలో దాదాపు 1000 పేపర్లవరకు రాగా వాటిలో మెరిట్ పేపర్లను 200 వరకు బ్రాంచ్ వైస్ సెలెక్ట్ చేసివారిని ఆహ్వానించినట్లు తెలిపారు. అలాగే బ్రాంచ్ వైస్ అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని న్యాయ నిర్ణేతలు సెలెక్ట్ చేసిన వాళ్లకు నగదు బహుమతితోపాటు ప్రశంస పత్రాలను అందజేసినట్లు వారు తెలియజేశారు. పై కార్యక్రమంలో ఏఓఆర్వి రమణారెడ్డి, టెక్నోపల్స్ కన్వీనర్ డాక్టర్ దిలీప్ కుమార్ అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళల హక్కులను ..

(మొదటి పేజీ తరువాయి) పదజాలంతో దూషించడం వీటన్నిటిని అడ్డుకుని మహిళలకు మనం తోడ్పాటు అందించాలి. ఈరోజు జరుగుతున్న నగర మహాసభలో రాబోయే నూతన నాయకత్వం నగరంలో మహిళల కొరకు మహిళల కోసం నిరంతరం శ్రమించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి నుంచి కోరుకుంటున్నాము. ఈ మహాసభకు భారత కమ్యూనిస్టు పార్టీ, నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య, నగర కార్యదర్శి అరిగెల సాయి, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు పి. జలాని ఖాన్, సీనియర్ నాయకులు వి రామరాజు, కే ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ కే వినోదిని, కో కన్వీనర్ శిరీష తదితరులుమాట్లాడారు. అనంతరం 15 మంది సభ్యులతో నూతన నగర సమితి ఏర్పాటు చేసుకుని, నూతన అధ్యక్ష కార్యదర్శులుగావి. వనజ, షేక్ సోఫియా, ఉపాధ్యక్షురాలుగా సుహానా, సహాయ కార్యదర్శిగా సాయిలత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా భవిష్యత్తులో అవసరమైన మరికొంతమందిని నగర సమితిలో చేర్చుకునేందుకు మహాసభ లో తీర్మానం చేశారు. తొలుతమహాసభలో ఇటీవల మృతి చెందిన మృత వీరులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ మహాసభ తీర్మానం చేసింది. అలకానిపక్షంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందని ఈ ఉద్యమానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు తీర్మానం చేశారు. అదేవిధంగా నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచుతున్న ఇంటి పన్నులను తక్షణం తగ్గించాలని అదేవిధంగా కొళాయి పనులను కూడా తగ్గించాలని వీటిపైన ఉద్యమం చేపట్టేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది. అలాగే అక్కచెరువుపాడు ప్రాంతంలో ఉన్న టిడ్కో ఇళ్లలో నివసించే వారికి అవసరమైనటువంటి రక్షణ అదేవిధంగా ఆ ప్రాంతాల్లో వారికి రవాణా సౌకర్యాలను కూడా తక్షణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ మహాసభ మరో తీర్మానం చేసింది. అదేవిధంగా మహిళా సంఘం రాష్ట్ర సమితి యొక్క పిలుపు మేరకు నెల్లూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులలో మహిళా సంఘ శాఖలను ఏర్పాటు చేసి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఈ మహాసభ మరో తీర్మానం చేసింది.

## సమగ్ర అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి) ఎక్విప్‌మెంటు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. వేసవిలో నెల్లూరు నగర ప్రయాణికులు చల్లగా సేదతీరేందుకు తమ ప్రభుత్వ హయాంలో 6 ఏసీ బస్టాండ్లను ఏర్పాటు చేశామని, అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ బస్టాండ్లకు తాళాలు వేసిందన్నారు. త్వరలోనే ఏసీ బస్టాండ్లను తిరిగి ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ కోసం తమ ప్రభుత్వ హయాంలో 1100కోట్ల హడ్కో నిధులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మంజూరు చేయగా, 90శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిగిలిన 10శాతం పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. మళ్లీ ఇప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి త్వరలోనే 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు చెప్పారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు. నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయం వద్ద ఘాట్ పనులను కూడా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పరిశీలించి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు రిపేర్లు చేసి ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**విశాలాంధ్ర-గుడ్లూరు:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేవూరు మోచర్ల మరియు చినలాటిరిపి పంచాయతీలకు పారిశుధ్య నిర్వహణ కొరకు నూతన ట్రాక్టర్లు మరియు ట్రైసైకిళ్లు పంపిణీ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచేం దుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా ట్రాక్టర్లు మరియు ట్రై సైకిళ్లను పంచాయతీలకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వం పారిశు ధ్య నిర్వహణను గాలి వదిలేసిందని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని

అవగాహన కల్పిస్తున్నట్లు కూడా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎమ్మార్వో స్వర్ణ మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పొట్టేల మురళి గద్దగుంట శ్రీనివాసులు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగొంగు కృష్ణ, మద్దసాని కృష్ణ, గొల్లప్రోలు హరిప్రసాద్, షేక్ బాబు, యానాదియ్య నూతలపాటి బుల్లయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లోకి ప్రవేశం లేదు

**విశాలాంధ్ర-కలువాయి:** 'విశాలాంధ్ర' జాతీయ దిన పత్రికలో శనివారం 'పట్టుకున్నారు వదిలేశారు' అనే వార్త ప్రచురితం అవడంతో కలువాయి తాసిల్దార్ శ్యాంసుందర్ రాజు, కూల్లూరు కొండ తిప్పను, అదేవిధంగా రాజుపాలెం అక్రమ ఇసుక రీచ్‌ని పరిశీలించి, అక్రమంగా గ్రావెల్, ఇసుకను, తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు, రాజుపాలెంలోని, అక్రమ ఇసుక రీచ్ వద్ద స్థానిక వీఆర్వోతో ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేశారు.

## కలెక్టర్‌కు ఎన్జీవోస్ అసోసియేషన్ ధన్యవాదాలు

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** అంతర్జాతీయ మహిళాదినోత్సవం 3 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహాయ సహకారాలు 3 రోజులు క్యాజువల్ లీవ్ ఏసి సుబ్బారెడ్డి స్టేడియం మొదలగువాటిని మంజూరు చేసినందులకుకలెక్టర్ ఓ ఆనంద్‌ని ఏపీఎన్‌జీజీఓ‌స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ,ఉపాధ్యక్షులు కరుణమ్మ, జాయింట్ సెక్రటరీ సువర్ణ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, జిల్లా మహిళా చైర్పర్సన్ చిన్నమ్మ కన్వీనర్ నవోదయ,నగర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డిలు కలసి అభినందనలు తెలియచేయడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాల్లో ఉల్లాస్ పరీక్షలు

**విశాలాంధ్ర-రాపూరు:** చదువు రాని వారికి చదువు నేర్పి ఆదివారం అంగన్వాడి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపిఎం రాధా రెడ్డి తెలియజేశారు. చదువురాని మహి ళలకు చదువు రెండు నెలలు నేర్పి వారికి ఆదివారం 63 అంగన్వాడి కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా అంగన్వాడి కార్యకర్తలతో ఆదివారము 10 గంటలకు అంగన్వాడి సెంటర్స్‌లో ఉల్లాస్ ఎగ్జామ్ నిర్వహించబడునని తెలియజేశారు.

## విడవలూరు డిగ్రీ కళాశాలకు ఏ గ్రేట్

**విశాలాంధ్ర-విడవలూరు:** మండల కేంద్రమైన విడవలూరు లోని పి.ఆర్ అండ్ వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్కడమిక్ ఆడిట్ బృందం తనిఖీ చేశారు ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ 2023, 24, 25 విద్యాసంవత్సరాలకు గాను దస్త్రాలు పలు విభాగాల నిర్వహణ పరిశీలించారన్నారు. సోషల్ ఆడిట్‌తో పాటు కళాశాల సాంస్కృతిక జాబ్ మేళా కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ నూతన కోర్సులు మొదలగు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాలకు ఏ గ్రాండ్ ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. తనిఖీల్లో ఆడిట్ అధికారులు రాజా యుగంధర్ అధ్యాపకులు మధు శ్రీరామ్ మూర్తి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## మందా క్రిష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు అరుంధతీయ వాడలో ఎస్సీ వర్గీ కరణ సాధించిన ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందా క్రిష్ణమాదిగ చిత్రం పటానికిమాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పాలభిషేకం చెసి అవుట్లు పెల్చి తప్పెట్లు,తాళాలతో సంబరాలు జరుపుకున్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం ఎందరో ప్రా ణ త్యాగాలు చేసి వర్గీకరణ సాధించడం జరిగింది. ప్రతి ఒక్కరికి పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ పెట్టిన వరం ఎందుకంటే భవిష్యత్ తరాల మాదిగ బిడ్డలు ఉద్యోగులలో విద్య లలో రాజకీయ రంగాలలో అన్నిట్లో ప్రస్తుత సమాజంతో పోటీపడే ము ఖ్య ఉద్దేశంతో సమాజంలో అంద రూ సమానమే అనేటటువంటి నినాదంతో వెనుకబడినటువంటి మాదిగ మాదిగ ఉప కులాలు రెల్లి సామాజిక వర్గాలన్నీ కూడా ఒకే తాటిపై ఉండేలా అందరికీ సమాన న్యాయం జరిగేలా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఇన్చార్జ్ చింత గుంట అంకయ్య మాదిగ, ఎమ్ ఇ ఎఫ్ నాయకులు కొత్త కార్తీక్ మాదిగ, బట్టేపాటి వెంక టరత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పచ్చి గళ్ళ ప్రే మ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు మంగళ పూరి వెం కటేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు ఆదూరి దేవరాజు మాదిగ, ఎమ్మా ర్పీఎస్ యూత్ అధ్యక్షుడు పచ్చిగ ళ్ళ బాబు మాదిగ, ఎమ్మెస్ పి టౌన్ అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాసులు మాదిగ, ఎమ్మెస్‌పి టౌన్ ఉపాధ్యక్షుడు తాడి రాజా మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పామర్తి ఆశీర్వాదం మాదిగ, ఎమ్మా ర్పీఎస్ కార్యదర్శి పచ్చి గల విజయ్ మాదిగ, యూత్ ఉపాధ్యక్షుడు వేసుపోగు పెంచలయ్య మాదిగ, కార్యవర్గ సభ్యుడు పచ్చి గల వెంక టరమణ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్తపై అవగాహన

**విశాలాంధ్ర-మనుబోలు:** మనుబోలు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద మనుబోలు, కాగితాలపూరు, చెర్లోపల్లి, జట్ల కొండూరు, మడమనూరు ఈ ఐదు గ్రామపంచాయతీలను ఎంపిక చేసి సదరు గ్రామపంచాయతీలలో తడి చెత్త పొడి చెత్త సేకరణను ఇంటింటి నుండి గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు సేకరించుచున్న విషయమై ప్రభుత్వము వారు ఐవిఆర్ఎస్ ద్వారా నేరుగా ప్రజలకు ఫోన్ చేసి వివరములు తెలుసుకొనుట జరుగుచున్నది. కాబట్టి సదరు విషయము పై ప్రజలలో ఎంతవరకు అవగాహన ఉన్నది మరియు గ్రామపంచాయతీ వారు ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్తను సేకరించుచున్నారా లేదా అను విషయమై ప్రభుత్వ ఆదేశముల మేరకు విస్తరణ అధికారి వారు ముందుగా ప్రజల అభిప్రాయ సేకరణ చేయుట జరుగుచున్నది. కాబట్టి ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో వారి సహాయ సహకారములు అందజేసి ప్లాస్టిక్ వాడకమును మానివేసి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించి గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా రూపుదిద్దుకొను లాగున ప్రభుత్వం వారు గ్రామపంచాయతీల ద్వారా ప్రవేశపెట్టిన వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను వినియోగించుకొనవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నారాయణ, పంచాయతీ సెక్రెటరీ చెంచు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన ఏఎస్‌డబ్ల్యూఓ

**విశాలాంధ్ర-మనుబోలు:** మండల కేంద్రమైన మనుబోలు బాలికల హాస్టల్లో ఏఎస్‌డబ్ల్యూఓ బ్రహ్మానంద చారి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో తాను బాలికల హాస్టల్ కు విచ్చేసి విద్యార్థినిలు పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారో అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సోమవారం గణిత పరీక్ష ఉన్నందున విద్యార్థులు గణిత పరీక్షకు ప్రిపేర్ అవుతున్నారో లేదో తెలుసుకోవడం జరిగిందన్నారు. బాలుర, బాలికల హాస్టల్ కు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల మెనూ కూడా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతినెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థినిలు పది పరీక్షలు బాగా రాసి ప్రభుత్వ పాఠశాలలకు హాస్టల్‌కు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేట్రన్ మహేశ్వరి, తాసిల్దార్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబిపై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-రాపూరు:** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద సోమవారం ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా రాపూరు మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు శనివారం టిబి అవగాహన సమావేశం జరిగింది. తదనంతరం వేపినాపి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి టిబి అవగాహన ర్యాలీ చేయడం జరిగిందని వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రాజకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేపినాపి సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ప్రసూన, సిహెచ్ఓఎస్ కె.నజీమున్నిసా, పాఠశాల విద్యార్థులు మరియు టిబి సూపర్ వైజర్ సిహెచ్ శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## సునీతా విలియమ్స్ ఎంతమందికో స్ఫూర్తి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి విజేత గా 9 నెలల అనంతరం అత్యంత సాహసంతో ఆత్మ స్థైర్యంతో తిరిగి వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మహిళగా ఎంతమందికో స్ఫూర్తి నిచ్చినదని నవ్యాంధ్రుల రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు గోవిందరాజు సుభద్రా దేవి. నరసం రాష్ట్ర కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ అన్నారు. రచయిత్రులు నజ్మ, జయలక్ష్మి, నాగేశ్వరమ్మ, ప్రశి కళ, జై భారతి, యామిని తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచడం జరిగింది.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** నెల్లూరు నగరం 54 డివిజన్‌లో ఏఐ వైఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి షేక్ మున్న జాతీయ మహాసభ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్న మాట్లాడుతూ జాతీయ మహాసభలు జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ మే నె 15వ తేదీ తిరుపతి నగరంలో బహిరంగ సభ జరుగుతుంది దేశ నలుమూలల నుంచి యువత వేలాది మందితో బహిరంగ సభ ప్రదర్శన జరుగుతుంది అనంతరం అన్ని రాష్ట్రాల నుండి 1000 మందితో రాష్ట్ర మహాసభలు జరుగుతాయి దేశంలో పెరుగుతున్న యువత నిరుద్యోగ సమస్యల పైన మతం పేరుట జరుగుతున్న దాడులను పైన ప్రభుత్వ రంగ స్థలాలను పర్వేటికలను లపై యువత శాశ్వతంగా నిరోదులుగా మారుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపైన మూడు రోజులపాటు జరిగే మహాసభలో సుదీర్ఘంగా దానిపై చర్చిస్తూ అదేవిధంగా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని లేని పక్షంలో అఖిలభారత యువజన సమైక్య తరపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తం చేస్తామని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఒక్క పరిశ్రమంలో కూడా పర్యేట్కరణ ఆపలేకపోవడం సిగ్గుచేటు అని అంతేకా కుండా కడప ఉక్కు ఫ్యాక్టరీలు శంకుస్థాపనలకే పరిమితం చేయడం ఈరోజు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం బిజెపికి కొవ్వు కాస్తుంది అని చెప్పి అనేక సమస్యల పైన యువత అదేవిధంగా ప్రజలు అవస్థలు పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోకుండా అంతేకాకుండా స్మార్ట్ మీటర్లు అని టు యాప్ చార్జీలని ప్రజల పైన భారాలు మోపడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్ గౌస్ బాషా సర్దార్ బాదుల్లా రియాజ్ గౌస్ బాషా బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**విశాలాంధ్ర-కావలి:** కావలి సబ్ జైలులో హైకోర్టు ఆదేశాలమేరకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కావలి మండల లోక్ అదాలత్ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా అక్కడ వున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలి అని తెలిపారు. అలాగే కారాగారములో వున్న ఖైదీలు ఎవరైనా తక్కువ కులాల వారిని అవహేళన చేయడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం వంటి సంఘటనలు తలెత్త కూడదని ఇక్కడకు వచ్చిన ఖైదీలు అందరూ సమానమే అని ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ తెలిపారు. అదేవిధంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే ఉపాధి అవకాశాలు ఉపయోగించుకొని, సమాజం లో గౌరవంగా జీవితం గడిపాలని, నేర ప్రవృత్తికి దూరంగా వుండాలి అని, పరివర్తన చెంది, క్షణికావేశంలో తప్పులు చేయకూ డదు అని, అలాగే ఖైదీలకు అందిస్తున్న ఆహారం, సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, మెంబర్ యం.మాలకొండారెడ్డి, జైలు సూపరింటెండెంట్ లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మేజర్ పంచాయతీ లోని సచి వాలయం 1 పరిధిలో పంచా యతీ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశు ధ్యం పరిశుభ్రతలో అరుంధతి వాడలో తెలుగుదేశం నాయుడులు, జనసేన వీరు మహిళ మండల అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి రాపూరు పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ కార్మికులతో కలిసి ప్రజలు చెత్త రోడ్లు పైన బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇంట్లో చెత్త చెత్తబుట్టలో వేసుకొని రెండు రోజులకు ఒకసారి పంచాయతీ ట్రాక్టర్ వస్తుందని బుట్టలోని చెత్తను వేయమని ఇంటింటికి చెత్త బుట్ట పంపిణీ చేశారు. రాపూరు మండలం టిడిపి నాయకులకు మరియు పంచాయతీ సెక్రెటరీ కవితకి మరియు పారిశుద్ధ్య కార్మికులకి ధన్యవాదాలు తెలిపిన జనసేన రాపూరు మండల అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు

**విశాలాంధ్ర-ఉలవపాడు:** మండల పరిధిలోని రామా యపట్నంలో కోస్టల్ సెక్యూ రిటీ పోలీస్ డిఐజి గోపీనాథ్ జెట్టి ఐపిఎస్, అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదన్ రావు, డీఎస్పీ జె.గోవిందరావు పర్యవేక్షణలో, రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సిఐ, జి శివన్నారాయణ ఆధ్వర్యంలో, మత్స్యకార గ్రామాల భాగస్వామ్యంతో 22, 23 తేదీలలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రామయ్య పట్నం పల్లెపాలెం గ్రామ సర్పంచ్ అవనిగడ్డ వెంకటేశ్వర్లు, కర్లపాలెం గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య, చాకిచెర్ల పెద్ద పట్టపు పాలెం గ్రామ సర్పంచ్ ఆవుల జయరాం, రామాయపట్నం పల్లిపాలెం గ్రామ పెద్ద అవనిగడ్డ కృష్ణారావు, మత్స్యకారా సంక్షేమ సొసైటీ కార్యదర్శి తూపిలి రవి, చాకిచెర్ల పెదపట్టపాలెం పెద్ద కాపు వాయల వెంకటేశ్వర్లు, చినకాపు వాయల తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొండూరి ప్రదీప్, వాయల బాబు మ్యాచ్ ఎంపైర్లుగా టోర్నమెంట్ ను ముందుకు నడిపించారు. టోర్నమెంట్లో పాల్గొనే వారికి ఫస్ట్ ప్రైజ్ మనీ 15000, సెకండ్ ప్రైజ్ మనీ 12000, థర్డ్ ప్రైజ్ మనీ 8000, ఫోర్త్ ప్లేస్ ప్రైజ్ మనీ 5000 గా నిర్ణయించబడింది. అంతేకాక ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్లేస్ వారికి బహుమతిగా షీల్డ్ కప్స్ ప్రధానం చేయడం జరుగుతుంది. బెస్ట్ ప్లేయర్ అవార్డు కూడా ప్రదానం చేయబడుతుంది. మత్స్యకార గ్రామాల నుండి మొత్తంగా 16 టీం లు టోర్నమెంట్లో పాల్గొంటున్నాయి. ఆటగాళ్ళు, ప్రేక్షకులు మరియు ముఖ్య అతిథులు అందరూ కలిపి మొదటి రోజు 300 మంది వరకూ ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు.

## మా భూములు మా ఆధీనంలోనే ఉన్నాయి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 2018లో తమకిచ్చిన భూములకు సాగు నీటి వసతి కల్పించాలని విడవలూరు మండలం ఊటుకూరు, కంచెరపాలెం ఎస్సి రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో మొర పెట్టుకున్నారు. ల్యాండ్ పర్చస్ స్కీమ్ ద్వారా భూములు పొందిన 91 మంది లబ్దిదారులు నెల్లూరు లోని ఆమె నివాసానికి చేరుకొని కంప చెట్లతో అడవిని తలపిస్తున్న తమ భూమిలో జంగిల్ క్లియరెన్స్‌తో పాటు బోర్ల ద్వారా సాగునీటి వసతి కల్పించాలని ఆదుకోవాలని మనవి చేశారు. కనీస వసతులు కల్పిస్తే సాగు చేసుకుంటామని ఎన్ని సార్లు విన్నవించుకున్నా గత ప్రభుత్వ హయాంలో అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా వదిలేశామన్నారు. భూమి తాలూకు బకాయిలకు సంబంధించి 91 లబ్దిదారులకు ఎస్సి కార్పొరేషన్ నోటీసులు ఇస్తున్నా బకాయిలు చెల్లించలేని నిస్సహాయ స్థితిలో వున్నామన్నారు. సాగు చేసుకునేందుకు వీలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఆ భూమిని సాగు చేసుకుంటూ ఎస్సి కార్పొరేషన్ రుణాలు చెల్లించేస్తామన్నారు. ఎస్సి రైతుల సమస్యలు విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బీడు పడ్డ ఊటుకూరు, కంచర పాళెం ఎస్సి రైతుల భూములకు హద్దులు చూపించాలని ఆదేశించారు. అలాగే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని హామీ యిచ్చారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో విడవలూరు తహసీల్దార్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఏప్రియల్ మొదటి వారం లోపు జంగిల్ క్లియరెన్స్ చేసి ఊటుకూరు, కంచెరపాలెం భూ లబ్దిదారులకు హద్దులు చూపించాలని ఆదేశించారు. ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న తమ సాగు భూమి సమస్యకు సానుకూల పరిష్కారం చూపి ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ అదనపు లోడ్‌కు 50 శాతం సబ్సిడీ: ఏఇ అనిల్

**విశాలాంధ్ర-మనుబోలు:** విద్యుత్ అదనపు లోడ్‌కు 50 శాతం సబ్సిడీతో వినియోగదారులు వినియోగించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కేటగిరి వన్ కింద ఉండే గృహ వినియోగదారులు 2250 ఉండగా ప్రస్తుతం 1250 రూపాయలు మాత్రమే అదనపు లోడ్ కు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. అంటే సుమారు 50 శాతం సబ్సిడీతో మార్చి నెల నుండి జూన్ ఇలా కర్ వరకు అవకాశం కల్పించారని తెలిపారు. మండల ప్రజలు అదనపు లోడు వాడు ఎందుకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశం నూతనంగా ఏసీలు, గీజర్లు ఇతర విద్యుత్ ఉపకరణాలు కొన్నవారికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.

## ఫారంపాండ్ భూమి పూజలో ఎమ్మెల్యే ఇంటూరి



**విశాలాంధ్ర-గుడ్లూరు:** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గుడ్లూరు పంచాయతీలో ఫారం పాండ్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే అనేక పథకాల అందుబాటులో తీసుకువచ్చిందని తెలిపారు. దానిలో భాగంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఫారంపాండ్ మంజూరు కాబడినవి రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబురావు, ఏపీఓ వెంకటేశ్వర్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎమ్మార్వో స్వర్ణ మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, మద్దసాని కృష్ణ, చెన్నారెడ్డి మహేష్, మేకల మాల్యాద్రి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో డా. ఆర్.ఏ. పద్మనాభ రావు మార్గదర్శకత్వం

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** ఢిల్లీ దూరదర్శన్‌లో అదనపు డైరెక్టర్ జనరల్‌గా సేవలందించిన డా. ఆర్.ఏ. పద్మనాభ రావు శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి, రెండవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులకు సివిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ ఆధునిక సాంకేతిక యుగంలో, ఇంజనీరింగ్ విద్యార్థులు సివిల్స్ పరీక్షలకు సిద్ధమైతే, సమాజానికి అత్యంత విలువైన పాలకులుగా మారవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత పరిపాలనా వ్యవస్థలో సాంకేతిక విద్యార్థుల పాత్రను వివరించారు. సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, విస్తృత దృక్పథం, తత్వశాస్త్రీయ ఆలోచన విధానం వంటి లక్షణాలు సాంకేతిక విద్యార్థులకు సహజంగా లభిస్తాయని, ఇవే సివిల్స్‌లో విజయం సాధించేందుకు సహాయ పడతాయని ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ, ఇంతటి అనుభవజ్ఞుడైన వ్యక్తితో విద్యార్థులు మమేకమయ్యే అవకాశం పొందడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరం. సివిల్స్‌కు సాంకేతిక విద్యార్థులు సిద్ధమవ్వాలని పద్మనాభ రావు తెలియజేసిన సూచనలు వారికి పెద్ద ప్రేరణగా ఉంటాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ, డా. పద్మనాభ రావు వంటి గొప్ప వ్యక్తిత్వంతో విద్యార్థులకు నేరుగా మాట్లాడే అవ కాశం రావడం వారికి ప్రేరణ కలిగిస్తుంది. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఆయన మార్గదర్శకత్వం అమూల్యమై నది. భవిష్యత్తులో, సివిల్స్‌కు ఆసక్తి ఉన్న కొంతమంది విద్యార్థులను పద్మనాభ రావు మద్దతు లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మీరా షరీఫ్, మధు పాల్గొన్నారు.

## చెంచు లక్ష్మి ఆదిలక్ష్మీ సమేత నరసింహ స్వామి తిరుచ్చి పల్లకి సేవ



**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మండలంలోని ప్రము ఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భం గా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30. కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షణలో నిర్వహించడం జరిగింది.